

వెంకట్ రాజేందర్ రెడ్డికి ఘన సన్మానం

నవతెలంగాణ - బాలానగర్

మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయి పల్లి శివారు గల దుందుభి వాగుపై ఉన్న అయ్యప్ప దేవాలయం గౌరవ అధ్యక్షులుగా వెంకట్ రాజేందర్ రెడ్డిని గురువారం ఆలయ కమిటీ సభ్యులు దేవాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సాయి రెడ్డి ప్రధాన కార్యదర్శి ఇప్పనూరు శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఇక ఆయన వెంట మర్రిపాడుగా గోపాల్ రెడ్డి. రమేష్ రెడ్డి ,బాలానగర్ సర్పంచ్ భర్త తిరుపతి,నంది టైర్స్ భరత్ రెడ్డి, గుడిసెల యాదయ్య ,మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పి శ్రీనివాసరావు, ఆచారి మురళి, వెంకట్ రాజేందర్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవలనే తమ తండ్రి పేరు మీద అయ్యప్ప గుడికి రూ. 50 వేలు సమకూర్చానని తెలిపారు. ఈ పదవి నాకు అప్పచెప్పినందుకు కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

నవతెలంగాణ -బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల గ్రామంలో గురువారం పార్వతీ పరమే శ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా శివాలయంలో గ్రామ పెద్దల సమక్షంలో కళ్యాణోత్సవం జరిగింది.ఈ కళ్యాణోత్సవం గత 50 సంవత్సరాల కిందట జరిగిందన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ .మాజీ సర్పంచ్ శరణ్య ప్ప , గ్రామ పెద్దలు కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు.

అకాల వర్షం.. రైతన్నకు నష్టం

- యాసంగికి గడ్డుకాలం
- దెబ్బతిన్న వరి, మామిడి, మొక్కజొన్న పంటలు
- కొల్లాపూర్ బేనేషాన్‌కు తీరని నష్టం
- ఆందోళనలో అన్నదాతలు

యాసంగి పంట ఒక పూట వంట అన్న మాట ఎందుకు అన్నారో తెలియదు. కాని ఇప్పుడు అక్షరాల ఆమాట నిజం అవుతోంది. ఒక వైపు ఈదురు గాలులు, భారీ వర్షాలు మరో వైపు వడగండ్ల వానలు రైతులను కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మంగళ, బుధవారాల్లో కురిసిన వర్షాలకు ఉమ్మడి జిల్లాలో భారీ నష్టం వాటిల్లింది. ఖరీఫ్‌లో జరిగిన నష్టం నుంచి బయట పడటానికి యాసంగిలో సాగు చేసిన పంటలు ఈ విధంగా కళ్లముందే ఒరిగిపోతుంటే రైతన్న విలవిల్లాడుతున్నారు. తక్షణమె జరిగిన నష్టం పరిశీలించి వెంటనే పరిహారం చెల్లించాలని పలు రైతు సంఘాలు కోరారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఆకాశం మేఘావృతం అయ్యిందంటే చాలు రైతులు బెంబేలెత్తిపోతున్నారు. వర్షాలు వస్తే.. జరిగే నష్టం మాటల్లో చెప్ప నలవి కాదు. ముఖ్యంగా వరి , మామిడి పంటలు చేతికి వచ్చే దశలో ఉన్నాయి. ప్రధానంగా వరి పంట చేతికి వచ్చే దశలో ఉంది. తడితప్పి కోత దశలో ఉన్నాయి. ఇప్పుడు కురుస్తున్న వర్షాలకు వరి పంట నేలమట్టమయ్యే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా దేవరకద్ర, పెద్దకొత్తపల్లి మండలాల పరిధిలో బారీగా వర్షాలు కురిసి వరికి తీవ్ర నష్టం వాటిల్లింది. కోయిల్‌సాగర్, జూరాల, కెఎల్ఐతో





పాటు ఇతర రిజర్వాయర్ల పరిధిలో సాగు చేసిన వరి పంటలు భారీగా దెబ్బతిన్నాయి. రైతు సంఘాల అంచానాల ప్రకారం లక్ష ఎకరాలకు పైగా వరి పంట నష్టం జరిగినట్లు తెలుస్తోంది. జూరాల పరిధిలో ఉండే రవీందర్‌రెడ్డి తన ఏడు ఎకరాలలో వరి పంటను సాగు చేశారు. అదే గ్రామంలో లక్ష్మయ్య ఐదు ఎకరాలలో వరిసాగు చేయగా అధిక వర్షాలకు పంట పూర్తిగా నెలమట్టమయ్యింది. వీరికి సుమారు 12లక్షలకు పైగానే నష్టం వాటిల్లిందని వారు చెప్పారు. ప్రభుత్వం వెంటనే సహకరించకపోతే మాకు చావే శరణ్యమని వారు ఆందోళన చెందుతున్నారు. కొల్లాపూర్,పెద్దకొత్తపల్లి,అచ్చంపేట,పెంట్లవెల్లి,చిన్నంబావి పరిధిలో మామిడి తోటలున్నాయి. ఈ సారి మామిడి 80 శాతం దిగుబడి తగ్గింది.వచ్చే 20 శాతం మామిడి దిగుబడిపై అకాల వర్షాలు, ఈదురు గాలులతో కౌలు రైతుల్లో నీలి నీడలు కమ్ముకున్నాయి. మామిడి సాగులో ఎక్కువ మంది కౌలు రైతులే ఉన్నారు. పకృతి వైపరిత్యాల వల్ల జరిగే నష్టానికి కౌలు రైతులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం అందడం లేదని తెలిపారు.కొల్లాపూర్ మండల పరిధిలో జలకం బాలమ్మ ఆరు ఎకరాలల్లో మామిడి పంటను సాగు చేశారు.ఈసారి 80 శాతానికి దిగుబడి తగ్గిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మిగితా 20 శాతం సైతం నేలమట్టం అయ్యిందని ఆమె కన్నీరు మున్నీరు అవుతోంది. అదే మండలానికి చెందిన నక్క బుచ్చన్న ఆరు ఎకరాలలో మామిడి పంటను సాగు చేశారు. అధిక వర్షాల వల్ల పం పూర్తిగా దెబ్బతిన్నది. పెట్టుబడి సైతం మీద పడుతోందని రైతు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా కౌలు రైతులకు జరిగే నష్టానికి పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పలు రైతు సంఘాల నాయకలు కోరారు.

నివేదిక అందగానే ప్రభుత్వానికి నివేదిస్తాం

అకాల వర్షాలకు సంబంధించిన సమాచారం ఇంకా రావాల్సి ఉంది.ఇప్పటివరకు 40 ఎకరాలల్లో పంట నష్టం జరిగినట్లు తెలుస్తోంది.మా సిబ్బంది అదే పనిలో ఉన్నారు.నష్టం మరింత పెరిగే అవకాశాలున్నాయి.మరో రెండు రోజుల్లో సమాచారం రాగానే రైతులకు పరిహారం విషయంలో ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం.

వెంకటేశ్వర్లు,
జిల్లా వ్యవసాయ అధికారి, నాగర్‌కర్నూల్ జిల్లా





మాకు మరణమే శరణ్యం

నాకు ఆరు ఎకరాలలో వరి పంటను సాగు చేశాను అధిక వర్షాలతో వరి పంట మొత్తం నష్టం జరిగింది.వరి కోతలో మరింత గింజ రాలే అవకాశాలున్నాయి. ప్రభుత్వం నుంచి సహకారం అందేలా చూడాలి. లేనిచో మాకు మరణమే శరణ్యం.

లక్ష్మయ్య, రైతు జూరాల , గద్వాల జిల్లా

రైతాంగానికి,ఎకరాకు రూ.40 వేలివ్వాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- మహబూబ్ నగర్



అకాల వర్షానికి పంటలు పాడైన రైతాంగానికి ఎకరాకు 40 వేల రూపాయలు ఇవ్వాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఎ. రాములు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి ఎ. రాములు మాట్లాడుతూ జిల్లాలో అకాల వర్షానికి పంటలు పాడైన రైతాంగానికి ఎకరాకు 40వేల రూపాయలు ఇవ్వాలన్నారు. వడ్లు కల్లాలోనే తడిసి ముద్దాయినాయని తీవ్రంగా రైతాంగం అకాల వర్షానికి నష్టపోయారన్నారు. ప్రధానంగా దేవరకద్ర, అడ్డాకుల, మూసాపేట, మిడ్జిల్, నవాబు పేట, కోయిలకొండ మండలాలలో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.వడ్లు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానీ గ్రామాలలో వెంటనే ప్రారంభించాలన్నారు. కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యస్. కురుమూర్తి, చంద్రకాంత్, పద్మ, నరసింహులు, మోహన్, జగన్, దీప్లా నాయక్, రాజకుమార్ పాల్గొన్నారు.

స్థానికులకు 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



జిల్లాలో సహజ వనరలు రక్షణ కాలుష్య నివారణ సంస్థలలో 80శాతం ఉద్యోగాలు స్థానికులకు కల్పించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని టీఎఫ్‌టియు జిల్లా కార్యాలయంలో మేడే గోడ పత్రికను ఏప్రిల్ 27న కార్మిక నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో టిఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్.ఖలీల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మారుస్తుందని విమర్శించారు. భారత స్వతంత్ర ఉద్యమంలో కార్మిక వర్గము అనేక పోరాటాలు నిర్వహించి సాధించుకున్న చట్టాలను, హక్కులను భారతీయ జనతా పార్టీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వము నీరుగారుస్తుందన్నారు.అటువంటి అనేక పోరాటాల ఫలితంగా, అనేకమంది కార్మిక అమరుల నెత్తుటి ఫలితంగా ఎనిమిది గంటల పని దినాన్ని కార్మిక వర్గం సాధించుకున్నదని ఆయన తెలిపారు. కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వము రద్దుచేసి 12 గంటల పని దినాన్ని తీసుకొని రావడము అత్యంత విషాదకరమని ఆయన అభివర్ణించారు. మతం ముసుగులో బిజెపి ప్రభుత్వం జాతీయ సంపద మొత్తము బహుళ జాతి కంపెనీలకు, ఆదాని, అంబానీలకు కట్టబడుతుందని ఆయన విమర్శించారు. సహజ వనరులు కొల్లగొడుతున్నారని దేశం మొత్తం కాలుష్యం చేసి గాలిని నీటిని భూమిని ప్రజలకు దక్కకుండా చేస్తున్నారని ఆయన తెలిపారు. స్థానికులకు ఉపాధి కల్పించకుండా ఎక్కడికక్కడ వలస కార్మికుల తోటి పని చేయించుకొని శ్రమ దోపిడీకి గురిచేస్తున్న యజమాన్యంపై ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన తెలిపారు. స్కూల్ స్వీపర్ లకు నెలకు 1623 రూపాయలు వేతనం చెల్లించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం శ్రమ దోపిడీ చేస్తుందని విమర్శించారు. మునుగోడు ఎన్నికల కంటే ముందు వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి సమ్మెను విరమింప చేసిన ప్రభుత్వము ఇప్పటిదాకా వారి సమస్యలు పరిష్కరించకపోవడం విడ్డూరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎఫ్టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి గంగన్న, జలాల్ పాషా, బొగ్గు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు వీరన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బాలకృష్ణ, మోటార్ ఆటో ట్రాన్స్పోర్ట్ కార్మిక సంఘం నాయకులు అంజన్న, స్వీపర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి గట్టన్న, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

30న పోలీస్ కానిస్టేబుల్ తుది వ్రాత పరీక్ష


నవ తెలంగాణ మహబూబ్ నగర్



ఈనెల 30వ తేదీన పోలీస్ కానిస్టేబుల్ తుది రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కాన్ఫర్ హాల్ నందు చీఫ్ సూపరింటెండెంట్ %డ% అబ్సరవర్ ఒరియేంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ కే నరసింహ గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈనెల 30న ఉదయం 10 గంటనుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరగబోయే పోలీస్ కానిస్టేబుల్స్ తుది అర్హత పరీక్షకు 31 పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 14,388 మంది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభ్యర్థులకు పరీక్షలు రాస్తారని తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్ తరపున భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఇందుకుగాను అడిషనల్ ఎస్ పి, 3 - డి ఎస్ పిలు,10 - మంది ఇన్స్పెక్టర్స్, 40 - మంది ఎస్ఐలు200 - మంది పర్యవేకిస్తారని తెలిపారు.ఎలాంటి అవంచనీయ సంఘటన జరగకుండా మూడంచేలా భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది మరియు అభ్యర్థులు క్రింద కనపరిచిన సూచనలు పాటించవలేనని సూచన చేశారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాన్ని ఒకరోజు ముందు వచ్చి చూసుకోవాలని తెలిపారు. భద్రతా ఏర్పాట్ల నిమిత్తం అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి రెండు గంటల ముందు చేరుకోవాలని, ఒక గంట ముందు అభ్యర్థులను పరీక్ష హాలు లోనికి అనుమతి ఇస్తామన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్టికెట్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, గుర్తింపు కార్డు (ఆధార్, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ మొదలగునవి) తీసుకురావాలని తెలిపారు. ఒక్క నిమిషము లేట్ అయిన అభ్యర్థులను అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమ్మల్లో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి ఇన్విజిలేటర్స్, చీఫ్ సూపరి ంటెండన్స్,ఎగ్జామ్ హాల్ నందు పాల్గొనే ఇతర సిబ్బంది ఎవరు కూడా మొబైల్ ఫోన్లు లోపలికి అనుమతి లేదన్నారు. ఈ కార్యక్రమం నందు ఎగ్జామ్ నోడల్ ఆఫీసర్ అడిషనల్ ఎస్పీ శ్రీ రాములు, రీజనల్ కో-ఆర్డినేటర్ ప్రిన్సిపల్ డాక్టర్ సుజీవన్ కుమార్ ఆగిర్ , ఎగ్జామ్స్ చీఫ్ సూపరిండెంట్స్ పాల్గొన్నారు.

భగీరథుడు అందరి మనిషి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



కటోర తపస్సుతో గంగను దివికిని నుండి భూమికి తీసుకు వచ్చిన భగీరథుడు అందరి మనిషి అని సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రనిల్ చందర్ అన్నారు. వైశాఖ శుద్ధ సప్తమిని పురస్కరిం చుకుని గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన శీభగీరథ మహర్షి జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై భగీరథ మహర్షి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగీరథ మహర్షి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు, జిల్లా మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలను తెలియజేశారు. భగీరథుడు పట్టు వదలని విక్రమార్కునిలా తన కటోర దీక్షతో దివి నుండి భూమికి గంగను తీసుకువచ్చాడని ,దానికి మారుపేరుగా , భగీరథ వంశీయులైన సగర వంశీయులు నిలిచారని అన్నారు. ప్రభుత్వం బీసీలో ఉన్న అన్ని కులాలకు అందించినట్లుగానే సగరులకు సైతం సంక్షేమ పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మూసాపేట జెడ్పీటీసీ ఇంద్రయ్య సాగర్ , సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యం, సగరసమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు ,సగర సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రేమ్ సాగర్,మహిళ అధ్యక్ష్యురాలు పద్మావతి సగర , సర్పంచుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ సగర, రవి, సత్యనారాయణ ఉన్నారు.

సూరారంలో బొడ్రాయి పండుగ



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని సూరారం గ్రామంలో బొడ్రాయి పండుగ గురువారం అంగరంగ వైభవంగా గ్రామ ప్రజలు శాంతియుతంగా జరుపుకున్నట్లు బాలానగర్ ఎస్ఐ జయప్రసాద్ తెలిపారు. పరిసర ప్రాంతాల ప్రజలు గ్రామాలకు రాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు గ్రామ సర్పంచ్ కులము ని నర్సింహులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడ ఎలాంటి అవాంఛన్య సంఘటనలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్తగా చర్యగా గ్రామంలో పర్యవేక్షిస్తూ బొడ్రాయి పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.

సేవాలాల్ గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని ఏడు గుట్టల తండాలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సేవాలాల్ గుడి నిర్మాణం కోసం గురువారం గ్రామం గిరిజన తండాలలో భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ బడులు ఎంత ముఖ్యమో గుడులు కూడా అంతే ముఖ్యమని ఆయన అన్నారు. అనంతరం భూమి పూజ చేసి నిర్మాణం పనులు చేపట్టాలని గ్రామస్తులను సూచించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్. జీసిసి చైర్మన్ వాళ్లే నాయక్,జగన్ నాయక్,శ్రీనివాసరావు, ఆలయ కమిటీ గ్రామ పెద్దలు ఉన్నారు.

విద్యార్థికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

గ్రూప్ 2 పరీక్షకు సన్నద్ధమవుతున్న వి.కళ అనే గిరిజన విద్యార్థినికి అమెరికాలో స్థిరపడ్డ షాద్ నగర్ కు చెందిన పొట్టి శ్రీనివాస్ ఆర్థికంగా అందించి అండగా నిలిచారని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్ తెలిపారు. గురువారం ఆ విద్యార్థికి చెక్కును అందించారు. ఆర్‌సిరెడ్డిలో కోచింగ్ తీసుకుంటున్న ఆ విద్యార్థిని తన ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో సాయం కోసం జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్ ను దృష్టికి వచ్చిన వెంటనే కళకు అండగా నిలిస్తే కచ్చితంగా గ్రూప్ 2 సాధిస్తుందన్నారు. పొట్టి శ్రీను కు వివరించగా అమెరికాలో ఉన్న పొట్టి శ్రీనివాస్ వెంటనే స్పందించి ఆ విద్యార్థిని కోచింగ్ మరియు హాస్టల్ కు అవసరమైన ఖర్చులన్నీ భరించడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు పొట్టి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్ జీవిఎస్ గౌరవ అధ్యక్షులు రమేష్ నాయక్ పాల్గొన్నారు.



బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్సింగ్ పై కేసు పెట్టాలి : ప్రజా సంఘాలు

నవతెలంగాణ- మహబూబ్ నగర్



రేంజర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న రేంజర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరన్సింగ్‌పై ప్యాక్ షో కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురు వారం బస్టాండ్ ముందు సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం,ఐద్వా ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, వ్యవసాయ కార్మికుల జిల్లా కార్యదర్శి కడియాల మోహన్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నరసింహులు, మహిళా సంఘం జిల్లా నాయకురాలు పద్మలు మాట్లాడుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర రెంజర్ల ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన చేశారు. రెంజర్లపై బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ మరియు కోచులు రంజర్లపై లైంగిక దాడులకు పాల్పడుతున్నారని ,రెంజర్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించు కోవడంలేదని వారు తెలిపారు. బేటి బచావో బేటి పడావో అని చెప్పే బీజేపీ ప్రభుత్వం మహిళా రెంజర్ల పైన లైంగిక వేధింపులకు పాల్పడుతూ తిరగబడిన రేంజర్లను చంపుతామని కుటుంబాలను బెదిరి స్తున్నారని తెలిపారు. క్రిమినల్ చర్యలకు పాల్పడు తున్నారని వారు తీవ్రంగా విమర్శించారు. మోడీ ప్రభుత్వం తక్షణమే స్పందించి అతనిపై పాక్ షో కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని మహిళా రేంజర్లకు రక్షణ కల్పించాలన్నారు. ప్రాణహాని ఉన్న రేంజర్లకు ప్రభుత్వ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మూడు నెలలుగా బ్రిజ్ భూషణ్ పై చర్యలు తీసుకోవాలని రేంజర్లు పోరాటం చేస్తున్న మోడీ ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని వారు పేర్కొన్నారు.ఒలంపిక్ లో అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించిన దేశ ప్రతిష్ఠతను పెంచిన క్రీడాకారులు పట్ల మోడీ సర్కార్ ఇలా వ్యవహరించడం అన్యాయమని వారు విమర్శించారు. రెంజర్లకు న్యాయం జరిగే వరకూ వారు పోరాడాలని వారి పోరాటాలకు ప్రజా సంఘాలు మద్దతుగా ఉంటామని. ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియూ నాయకులు చంద్రకాంత్, రాజ్‌కుమార్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జగన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్ల నాయక్ పాల్గొన్నారు..

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ -మహబూబ్ నగర్



జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వారి యొక్క ఉద్యోగాల క్రమబద్ధీకరణ, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణ చెయ్యాలని పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా పరిషత్ మైదానం నుంచి ,అంబేడ్కర్ చౌరస్తా , అశోక టాకీస్, ఓన్ టౌన్,భగీరథ కాలనీ మీద మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ వరకు శాంతి యుతంగా పాదయాత్ర నిర్వహించారు.అనంతరం ఏవోకి వినతి పత్రం ఇవ్వడం అందించారు. ఏవో మాట్లాడుతూ 2 మూడు రోజుల్లో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తుందని తెలిపారని వారు చెప్పారు. అనంతరం ప్రధాన ఉద్దేశం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అందరిని కూడా నోటిఫికేషన్ లో ఇచ్చిన విధంగా గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా రెగ్యులరైజ్ చేసి ఈ నాలుగు సంవత్సరాల ప్రో బేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలి, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యద ర్శులు అందరిని కూడా జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా క్రమబద్ధీకరించి, వారు అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిగా విధుల్లో చేరిన తేదీ నుండి సర్వీస్ కాలంగా పరిగణిస్తూ రెగ్యులర్ చేయాలి, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి, వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలి. జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా మా సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని చెప్పి 13 ఏప్రిల్ 2023 రోజున సమ్మె నోటీసు ఇచ్చారు. ఈరోజుతో సమ్మె నోటీస్ పీరియడ్ ముగుస్తున్న ందున ఈరోజు సాయంత్రం వరకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ రానీయెడల రేపటినుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో పాల్గొనడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రెసిడెంట్ శివ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ చంద్ర శేఖర్, జిల్లాట్రెజర్ లక్ష్మి కాంత్ పాండు,రఘుపతి రెడ్డి,కృష్ణ, జ్ఞానేష్,సరస్వతి, శ్రీలత,నర్మద, వేణు,సిందుజ,రాకేష్,సంతోష్,శ్రీను, చెన్నకేశవఉలు, అన్ని మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చేతికొచ్చిన పంటలు నేలపాలాయే

- పెట్టుబడి పెరిగిపాయే
- జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి
- మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం కుచ్చరికల్ గ్రామంలో పంటల పరిశీలన



నవ తెలంగాణ-బాలానగర్

చేతికొచ్చిన పంటలు నేలపాలాయేనని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ మండలం కుచ్చరికల్ గ్రామంలో ఇటీవల వడగండ్ల వర్షానికి వడ్లు నేలపాలు కావడంతో జడ్చర్ల శాసనసభ్యులు లక్ష్మారెడ్డి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆరు నెలల పాటు ఆరుకాలం పెట్టుబడి పెట్టి దిగుబడి వచ్చేసరికి అకాల వర్షాలు రావటంతో రబీ సీజన్లో రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోయారని తెలిపారు. వరి తదితర కూరగాయల పంటలు అధికారుల సూచన మేరకు సాగు చేశారు. మామిడికాయలు నేలరాలటముతో రైతన్నలు బోరున విలపిస్తున్నారు. మొక్కజొన్న. మామిడి తోటలో మామిడికాయలు నేలపాలు అకాల వర్షంతో నేల పాలు కావడంతో రైతన్నలు అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి అకాల వర్షానికి నేలపాలు కావడంతో రైతన్నలు దిగాలు చెందుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా రాజాపూర్ మండలం కుచ్చరికల్ గ్రామంలో ఇటీవల వడగండ్ల వర్షానికి వడ్లు నేలపాలు కావడంతో జడ్చర్ల పంటలను పరిశీలించానని గుర్తు చేశారు. ఈదురు గాలులకు ఇంటి పైకప్పులు ఎగిరిపోయిన ఇండ్లను పరిశీలించారు .అధికారుల నుండి ఎంతమంది రైతులు నష్టపోయారని సమాచారం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతన్నలకు ఎకరాకు పదివేల రూపాయలు చొప్పున పరిహారం అందిస్తామని ప్రకటించారు.కానీ నేటికీ ఒక చిల్లి గవ్వ రాలేదని ఆయా గ్రామాల రైతులు తెలిపారు. కొన్ని గ్రామాలలో ఉరుములకు మెరుపులకు చేతికొచ్చిన వారిపై తెల్లభారతముతో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు నేటి వరకు గ్రామాలలో ఎంతమంది రైతులు ఏ ఏ పంటలు సాగు చేశార పరిశీలించడం లేదని ఆయా గ్రామాల రైతులు తెలిపారు. మామిడి తోటలను పిందెలపైనే కర్నూలు జిల్లాకు చెందిన దళారులు దళారులు ఎకరాకు రెండు లక్షల చొప్పున మామిడి తోటలను లీజుకు తీసుకున్నారు. అకాల వర్షానికి మామిడికాయలు నేలకు రాలటంతో పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందో రావటం లేదు అని రైతన్నలు తెలిపారు. ఇప్పటికే జాతీయ రహదారి పైన విక్రయిస్తున్నారు హైదరా బాద్. బెంగళూరు వెళ్లే ప్రయాణికులు ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు.



భగీరథుడిని ఆదర్శంగా తీసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ -వనపర్తి

గంగాదేవిని బువికి తీసుకువచ్చిన భగీరథుడు నీ ఆదర్శంగా తీసుకుని మనం ప్రతి పనిలో విజయం సాధించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మహర్షి భగీరథ జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ ప్రారంభించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారికంగా భగీరథ జయంతిని తెలంగాణలోని అన్ని ప్రాంతాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఉపకరణాల దరఖాస్తులు

మే 5 వరకు గడువు పొడిగింపు

నవ తెలంగాణ వనపర్తి : దివ్యాంగులకు ఉచితంగా అందించే సహాయ ఉపకరణాల దరఖాస్తులకు మే 5వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించిందని జిల్లా సంక్షేమశాఖ అధికారి రామ్ మహేశ్వర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల కోసం రిట్రోఫీటెడ్ మోటార్ వెహికిల్స్, బ్యాటరీ వీల్‌చైర్స్, ల్యాప్‌టాప్‌లు, 4జి స్మార్ట్‌ఫోన్లు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్లు, చంక కర్రలు, వినికిడి యంత్రాలు,అంధుల చేతికర్రలు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆన్‌లైన్‌లో https:// tsobmms.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన వారు ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు.

స్థలాల క్రమబద్ధీకరణకు 30 వరకు గడువు పొడిగింపు

నవతెలంగాణ- వనపర్తి

తెలంగాణ ప్రభుత్వం ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు జారీచేసిన జీవో 58, 59లలో ప్రకటించిన స్థలాల క్రమబద్ధీకరణకు ఈనెల 30వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం గడువును పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆక్రమణ తేదీని 2.6.2014. నుండి 2. 6. 2020.కి జీవో ఎంఎస్ నంబర్ 29 ద్వారా సవరణ చేసి దరఖాస్తులను మీసేవ ద్వారా కోరినట్లు తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 30వ తేదీని తుది గడవుగా ప్రకటించిందని తెలిపారు. కావున అర్హులైన వ్యక్తులు మీసేవ ద్వారా దరఖాస్తులు దాఖలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు.

రక్తదాన శిబిరం విజయవంతం

నవతెలంగాణ- ఆత్మకూరు



అమరచింత పట్టణంలో గురువారం రాజీవ్ చౌక్ నందు నిర్వహించిన శబరినాథ్ గౌడ్ అక్షయ స్మారకర రక్తదాన శిబిరం విజయవంతమైందని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ అన్నారు.స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, మరియు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సామాజిక సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సబర్నాథ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు చేరుస్తున్న కమలాకర్ గౌడ్ పురుషోత్తం గౌడ్ లను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై నాగేశ్వర్ నాయుడు, మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్ ,పుర కమిషనర్ మహమ్మద్ ఖాజా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, వివిధ ప్రజాప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు నివారించండి

నవతెలంగాణ- పెబ్బేరు



రోడ్డు భద్రతలు పాటించి ప్రమాదాలు నివారించాలని వనపర్తి డిఎస్పి ఆనంద్ రెడ్డి అన్నారు. గురువారం పెబ్బేరు మండలంలోని రంగాపూర్ గ్రామంలో రోడ్డు భద్రత వారోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు ఎక్కువగా జరగడానికి ప్రధాన కారణం నిబంధనలు పాటించకపోవడమే అన్నారు. వాహనాలను సరైన మార్గంలో నడపకపోవడం, మొబైల్ మాట్లాడుతూ నడపడం, మద్యం సేవించి నడవడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం ప్రధానంగా ప్రమాదాలకు కారణమవుతున్నాయన్నారు. ప్రజలు రహదారి నిబంధనలతో పాటు సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ వాడకంపరితంగా పెరిగిపోవడం వల్ల అదే స్థాయిలో సైబర్ నేరాలు ఎక్కువవుతున్నాయి అన్నారు. వాహనాలు నడిపేవారు హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం వంటివి తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గట్టయ్య ఎంపిటిసి సిఐ శ్రీనివాస్ రెడ్డి ఎస్సై జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

సబ్సిడీతో రైతులకు టార్ఫిన్ లు అందించాలి

నవతెలంగాణ- ఆత్మకూరు



జిల్లాలోని రైతులకు 75 శాతం సబ్సిడీతో టార్ఫిన్ లు వెంటనే అందించాలని జిల్లా రైతు సంఘం (ఏబికే ఎస్)అధ్యక్షులు రాబర్టు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ... గతంలో వ్యవసాయ శాఖ 50శాతం సబ్సిడీతో టార్ఫిన్ ఇచ్చేదని అయితే గత మూడు ఏళ్లుగా ఇవ్వడం లేదని విమర్శించారు. రైతులకు ధాన్యం ఆరబోసుకోవడానికి మరియు వర్షం వస్తే కప్పుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంటాయన్నారు. కావున వెంబడి రైతులకు సబ్సిడీతో కూడిన టార్ఫిన్ లు అందించాలని డిమాండ్ చేశారు.

ఆప్కానికాన్ విజయవంతం.,

నవ తెలంగాణ -ఆత్మకూర్

ఆప్కానికాన్ విజయవంతమైందని రాష్ట్ర ఐఎఫ్టి యు నాయకులు పి అరుణ్ కుమార్ అన్నారు. గురువారం నర్వ మండలంలో కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు పిఎఫ్ నిధి ఆప్కానికాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రగతిశీల బీడీవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పీఎఫ్ సంబంధిత అధికారి రాజశేఖర్ కు డిక్లరేషన్ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నారాయణపేట జిల్లాలో బీడీ కార్మికులు 30 సంవత్సరాల నుండి పీఎఫ్‌కు జమచేస్తున్నారు ,అనేక తప్పులు యాజమాన్యాలు చేశారన్నారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు కనుమనూరు, జిన్నారం,మరికల్, ధన్వాడ, కొల్లంపల్లి, ఊట్కూరు, తదితర గ్రామాల కార్మికులు నర్వ నందు నాయకులు , జిల్లా ఉపాధ్యక్షులు ఎంజీ భట్టు, తిరుపతమ్మ ,మన్నెం, దేవమ్మ, ఇబ్రహీం ,బాలకృష్ణ ,కమలమ్మ,హుస్సేన్ బి ,చిట్టెమ్మ ,పద్మ నరసింహ పాల్గొన్నారు.

వరికొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ -ఆత్మకూరు



మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సింగల్ విండో) రేచింతల ఆధ్వర్యంలో ఆరేపల్లి, కతేపల్లి, తూంపల్లి, వీరరాఘవపురం ,రేచింతల గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను సింగల్ విండో చైర్మన్ వి లక్ష్మి కాంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు దళారులకు ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని అమ్మాలని కోరారు. ఇట్టి వరి ధర 2060 అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్ ,ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ గాడి కృష్ణమూర్తి, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, రేచింతలలో గ్రామ సర్పంచ్ సరోజ రాఘవేందర్, ఎంపిటిసి అలివేలు బీసన్న,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కుమ్మరి వెంకటన్న, లక్ష్మణరావు ,నరసింహ యాదవ్ ,తూంపల్లి వీరరాఘవపురం, గ్రామాలలో సర్పంచ్ లక్ష్మీకాంత్ రెడ్డి, కత్తిపల్లి గ్రామంలో సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, దోమ శ్రీనివాసరెడ్డి ,ఆరెపల్లిలో సర్పంచ్ యషోద యుగంధర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

డీలర్ల సమ్మెకు మద్దతు

నవ తెలంగాణ- వీపనగండ్ల



ఉమ్మడి మహబూబ్నగర్లో జిల్లాలో రేషన్ డీలర్లు సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మెకు, వీరికి మద్దతుగా వీపనగండ్ల మండలం ఆయా గ్రామాల నుంచి రేషన్ డీలర్లు బసవరాజ్ గౌడ్, సింగయశెట్టి , రాంబాబు గౌడ్ పలువురు డీలర్లు మద్దతు తెలిపి సమ్మెలో పాల్గొన్నారు. రేషన్ డీలర్లకు ప్రభుత్వం ఇస్తామన్న కమిషన్ చెల్లించాలన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు

ప్రజల ఫిర్యాదులపై తక్షణ పరిష్కారానికి కృషి చేస్తా

• పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయ తనిఖీల్లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్





నవతెలంగాణ - వనపర్తి

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు తక్షణం ఆయా శాఖల పరిధిలో పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం పెద్దమందడి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయంలోనే ఉండి ప్రజల నుండి ఫిర్యాదులు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజల నుండి భూ సమస్యలు ఇతర సమస్యలపై అర్జీలు వచ్చాయని, వాటిని ఆయా శాఖల అధికారులతో చర్చించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని వాటిలో వరి ధాన్యం విక్రయించుకోవాలని కలెక్టర్ తెలిపారు. కంటి వెలుగు కేంద్రాలలో ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పెద్దమందడి మండల కేంద్రంలో ఫిర్యాదులు స్వీకరించడంలో వచ్చిన ఫిర్యాదులకు తక్షణం పరిష్కరించేలా ఆయా శాఖల అధికారులతో మాట్లాడినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సంధ్య ఎం. పి. డి. ఓ. ఆఫ్జల్ అధికారులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్ఠాత్మకంగా కంటి వెలుగు : కలెక్టర్

నవతెలంగాణ వనపర్తి

కంటి వెలుగు కార్యక్రమం ప్రతిష్ఠాత్మకంగా నడుస్తున్నదని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా కంటి అద్దాలు పొందాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం పెద్దమందడి మండలం మణిగిల్ల రైతు వేదికలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. కంటి పరీక్షలు నిర్వహించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం పల్లె ప్రకృతి వనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అలాగే ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతి రైతు ధాన్యం విక్రయించుకున్నాక వారి ఖాతాలలో డబ్బులు జమ చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి అన్నారు.ఈ కార్యక్రమంలోఅడిషనల్ డి.ఆర్.డి.ఏ. కృష్ణయ్య, ఎంపీడీవో ఆఫ్జల్,ఏ. పి. ఎం. వెంకన్న, ఏపిఓ.పంచాయతీ సెక్రటరీ, టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

తేమ శాతం ఉన్నా వడ్లు కొనరా?

• రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి



నవతెలంగాణ -వనపర్తి

అనపర్తి వ్యవసాయ మార్కెట్ కు తీసుకొచ్చిన వరి ధాన్యంలో ఫేమస్ శాతం ఉన్నా అధికారులు ఎందుకు కొనుగోలు చేయడం లేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్లు, చిట్యాల ఐకెపి సెంటర్లు మెప్మా సెంటర్ ను చిన్నగుంటపల్లి దగ్గర ఉన్న ఐకెపి సెంటర్ ను సంఘం నాయకులు గురువారం సందర్శించారు. పలువురు రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర చారి మాట్లాడుతూ రైతులు వనపర్తి వ్యవసాయ మార్కెట్ కు వడ్లు పది రోజుల క్రితం తీసుకువచ్చిన నేటి వరకు తెమ శాతం 12.13 ఉన్నా కొనుగోలు చేయడం లేదని విమర్శించారు. కొంతమంది రైతుల వడ్లు కాంటా చేసినా లారీల సమస్య వల్ల ఈరోజు వడ్లు కాంట వేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలు, అకాల వర్షాల వల్ల రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాల దగ్గర 41 కేజీ 250 గ్రాములు ఇంకా కొన్ని కొనుగోలు దగ్గర 41 కేజీ 200 గ్రాములు కాంటాలు వేస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు 41 కేజీ కాంట వేయాలని చెప్పినా కూడా కొనుగోలు కేంద్రాల వారు మాత్రం అధిక తూకాలు వేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారన్నారు. 41 కేజీ మాత్రమే కాంటవేయాలని మాట్లాడితే రైస్ మిల్లు వారు దింపుకోవడం లేదని చెబుతున్నారన్నారు. అధికారులు స్పందించి ఏ రైస్ మిల్లు వారైతే కొనుగోలు కేంద్రాల వారిని సతాయిస్తే రైస్ మిల్ వారి పైన చర్యలు తీసుకోవాలన్నారు. తేమ శాతం వచ్చిన వడ్లను తక్షణమే కొనుగోలు చేయాలని, లారీల సమస్య లేకుండా చూడాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రైతులను సమకూర్చి ధర్నా చేస్తామని రైతు సంఘం తరపున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు విష్ణు, మహేష్, శ్రీను, రాము, తిరుపతయ్య రాములు, నరసింహ, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

29న పూలే ,అంబేద్కర్‌ల జన జాతర

నవతెలంగాణ వనపర్తి రూరల్



నెల 29 న కేవీపీఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం దగ్గర జరుగు పూలే, అంబేద్కర్ ల రాష్ట్ర స్థాయి జన జాతర సభను విజయవంతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో ని సీఐటీయూ కార్యాలయం వద్ద సామాజిక సంఘాల నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతుల రాష్ట్రంలో రిజర్వేషన్ బీసీ కులగణన సామాజిక న్యాయం సాధనకై మనువాదాన్ని మట్టు బెడుదాం. రాజ్యాంగాన్ని రక్షించు కుందాం అనే నినాదంతో పూలే అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రలను నిర్వహించా మన్నారు. ప్రజలను చైతన్యం చేయుటకు కోసం జన జాతర లను ఏర్పాటు చేస్తున్నట్లుఅయన తెలిపారు వనపర్తి జిల్లా జన జాతర ఈ నెల 28 న రేమొద్దుల గ్రామంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమాని జయప్రదం చేయాలని అయన కోరారు. ఈ కార్య క్రమంలో జి యం పి ఎస్ నాయకులు దేవేందర్. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రవిప్రసాద్, వ్యకాస జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాజు, ఆంజనేయులు, జెవీవీ నాయకులు జితేందర్, సీఐటీయూ నాయకులు రాజు, ఆంజనేయులు, రైతు సంఘం నాయకులు బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి



వనపర్తి రూరల్ : అధికారికంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాల యంలో కలెక్టర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు ఈ కార్యక్రమంలో సాగర నాయకులు మాట్లాడుతూ భగీరథ మహర్షి తన కఠోర తపస్సుతో గంగను దివి నుండి భూమికి తీసుకువచ్చిన భగీ రథుడు అందరివాడని వనపర్తి జిల్లా సగర సంగం అధ్యక్షులు మోడల తిరుపతయ్య సాగర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని కొత్తకోట రోడ్ భగీరథ చౌరస్తా లో మహర్షి భగీరథ విగ్రహానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైశాఖ శుద్ధ సప్తమిని పురస్కరించుకుని గురువారం మరికుంట జిల్లా సగర భవనం నందు నిర్వహించిన శ్రీ శ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై భగీరథ మహర్షి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ, రాష్ట్ర సగర ఉపాధ్యక్షులు చిలుకా సత్యం సాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్, పట్టణ అధ్యక్షులు మురళి సాగర్ రాష్ట్ర యూత్ ఉపా ధ్యక్షులు గుంటి వినోద్ సాగర్, సగర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు సాగర్,ప్రధాన కార్యదర్శి రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి సాగర్, పెబ్బేటి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు చీర్ల జనార్దన్, పట్టణ యువజన అధ్యక్షుడు మహేష్ సాగర్, మహిళా సంఘం అధ్యక్షురాలు చిలక జ్యోతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర్ల శ్రీనివాసులు, ఆర్కే రవి, మరి కుంట చంద్రయ్యడు, నాచనల్లి రాజు సాగర్, పాల్గొన్నారు.

కొత్తకోట : సగరులు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదిగినప్పుడే మహర్షి ఆత్మకు శాంతి కలుగుతుందని జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పొగాకు సుఖేసిని విశ్వేశ్వర్ అన్నారు. తన కఠోర తపస్సుతో గంగను దివి నుండి భూమికి తీసుకువచ్చిన భగీరథుడు అందరివాడని అన్నారు. గురువారం కొత్తకోటలోని బైపాస్ సమీపంలో మహర్షి భగీరథ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి, బీజేపీ బాలన్న, కౌన్సిలర్లు తిరుపతియ్య, నాగన్న సాగర్, ఖజమైనోద్దీన్, సాగర సంఘ, రాష్ట్ర నాయకులు కురుమూర్తి సాగర్, సాగర సంఘం, ప్రెసిడెంట్ బుచ్చన్న సాగర్,యువజన సంఘం అధ్యక్షులు ఎస్ పి సురేష్ సాగర్, నరేందర్ సాగర్,వినోద్ సాగర్, కురుమూర్తి సాగర్, మేస్త్రి శ్రీనివాసులు, యాదయ్య , బెక్కం రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వీఓఏల శ్రమను దోచుకుంటున్న ప్రభుత్వాలు

నవతెలంగాణ- కొత్తకోట



కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఐకేపీ వీఓఏల శ్రమను దోచుకుంటూ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా, పబ్బం గడుపుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, దేవరకద్ర నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ విమర్శలు గుప్పించారు. కొత్తకోట మండల కేంద్రంలో నిరవధిక దీక్ష చేపడు తున్న ఆయా గ్రామాల వీఓఏలకు కాంగ్రెస్ అధ్వర్య ంలో సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ నెల 17వ తేదీ నుండి నిరవధిక సమ్మెలను విఓఏలు కొనసాగిస్తున్నా ,, ప్రభుత్వం వారిపై చిన్న చూపు చూస్తు స్పందించకపోవడం సరికాదన్నారు. వీఓలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నెలకు కనీస వేతనం 26వేలు అందించి కుటుంబాలకి అండగా నిలబడాలన్నారు. పది లక్షల సాధారణ భీమతో పాటు అరోగ్య భీమా సౌకర్యం కల్పించాలన్నారు. విఓఏలకు ఐడి కార్డులు ఇచ్చి గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా వ్యక్తిగత అకౌంట్లోకి వేతనాలను చెల్లించాలన్నారు. ఆన్లైన్ పనులను చేయించరాదని, సెర్ప్ లైవ్ మాటింగ్ లను రద్దు చేయాలన్నారు. అదేవిధంగా అర్హత గల వారిని సిసిలుగా ప్రమోట్ చేయాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ఓబిసి ఉపాధ్యక్షులు టి.సి శ్రీనివాస్, కొత్తకోట మండల అధ్యక్షులు నారోత్తం రెడ్డి, అడ్డాకుల మండల యూత్ అధ్యక్షులు గోవుల బాలరాజు, కొత్తకోట మండల యూత్ అధ్యక్షులు శ్రావణ్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, కొత్తకోట మండల యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షులు శివ, కావలి అశోక్ కుమార్, క్రాంతి కుమార్ గౌడ్, శ్రీకాంత్ ఆయా గ్రామాల వీఓఏలు పాల్గొన్నారు.

మారు మూల గ్రామాలకు తపాల సేవల విస్తరణ

నవతెలంగాణ- వనపర్తి రూరల్



మార్చి నెలకు సంబంధించిన ఆసరా పెన్షన్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని పోస్ట్ ఆఫీస్ సూపర్డెంట్ దేవినేని సిద్ధార్థ్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వనపర్తి, జడ్చర్ల హెడ్ పోస్ట్ పరిధిలోని మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి మరియు రంగారెడ్డి జిల్లాలలోని అన్ని పోస్ట్ ఆఫీసులలో వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళ, దివ్యాంగుల, చేనేత మరియు గీత కార్మికులకు ఆసరా పెన్షన్లు నేటి నుండి వారం రోజుల పాటు చెల్లింపులు జరుగుతాయని. అన్ని గ్రామ పంచాయతీలలో పోస్ట్ ఆఫీస్ వారు పెన్షన్ చెల్లింపులు చేస్తారని. కావున పెన్షన్ దారులు పోస్ట్ ఆఫీస్ లకు వెళ్లి పెన్షన్ తీసుకోవలసిందిగా ఆయన కోరారు, ఒకవేళ వేలిముద్ర పడని వారికి వారి గ్రామపంచాయతీ సెక్రటరీ యొక్క వేలిముద్ర ద్వారా చెల్లింపులు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది ఆయన తెలిపారు పెన్షన్ దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని త్వరితగతిన పెన్షన్ తీసు కోవాలని ఆయన కోరారు.తపాలా పర్య వేక్షకులు దేవ రెడ్డి సిద్ధార్థను సన్మానించారు కార్యక్రమంలో నాయకులు శ్రీహరి రావు ,అమ్రో నాయక్ ,ఉప సర్పంచ్ శ్రీధర్ రావు, తపాల ఇన్స్పెక్టర్ విక్రమ్ మహమ్మద్ ఖాన్, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు షకీల్ అహ్మద్ ,బాలాజీ ,గోపాల్ రావు, లాలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారణపై అవగాహన



నవతెలంగాణ - వనపర్తి రూరల్

రోడ్డు ప్రమాదాల ద్వారా చాలామంది బలైపోతున్నారని ఈ సమస్య ను అధిగమించేందుకు పోలీస్ శాఖ కసరత్తు చేస్తుంది గురువారం డీజీపీ అంజనీ కుమార్ వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ అతివేగం డ్రైవింగ్ చేస్తూ మొబైల్ వాడటం త్రిబుల్ రైడింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు సాయంత్రం రాత్రి బ్రీత్ అనలైజర్ టెస్ట్ తప్పకుండా చేయాలని అదేవిధంగా ప్రజలు రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని రహదారులపై వాహనదారులు ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ సైన్ బోర్డును గమనిస్తూ వెళ్లాలన్నారు. వాహనదారులు రోడ్డుపై పరిమితి వేగంతో వెళ్లాలని ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నవారు జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ ,డిఎస్పి ఆనందారెడ్డి ,ఎస్సై వెంకటేష్ గౌడ్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

ప్రభుత్వడిగ్రీ కళాశాలలో షీ -టీం పై అవగాహన

నవతెలంగాణ వనపర్తి రూరల్



ప్రభుత్వ డిగ్రీ కళాశాల కో-ఎడ్ లో గురువారం విమెన్ ఎంపవర్మెంట్ సెల్ అధ్యక్షతన పోలీస్ డిపార్ట్మెంట్ వనపర్తి వారు షీ -టీం పై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వనపర్తి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ స్వాతి, రాము హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వనపర్తి షీ- టీం ఎస్సై స్వాతి మాట్లాడుతూ 2014 సంవత్సరంలో అక్టోబర్ 24న స్నేహపూర్వక పోలిసింగ్ అనే నినాదంతో మహిళలకు పూర్తిగా సురక్షితమైన జీవితాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం షీ- టీం ఏర్పాటు చేసిందన్నారు. మహిళల భద్రత షీ -టీం ప్రధాన కర్తవ్యం అని , మహిళలు ఎక్కడైనా వెధింపులకు గురైనచో 6303923211 నెంబర్ కు సంప్రదించాలని ఆమె తెలిపారు . బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు ఎలాంటి వేధింపులకు గురైనచో బస్సు డ్రైవర్ కూర్చునే సీటు వెనుక క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు.తదనంతరం ఎస్సై రాము మాట్లాడుతూ ట్రాఫిక్ వయోలేషన్ పై అవగాహన కల్పిస్తూ, మైనర్ పిల్లలు అనవసరంగా రూల్స్ కు విరుద్ధంగా బైక్ రైడింగ్ చేయొద్దన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు. యువత ఎక్కువగా ఇనస్టాగ్రామ్, ఫేస్ బుక్ లో అనవసరపు చాటింగ్ చేసి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. చదువుపై ఎక్కువ దృష్టి సాధిస్తూ తల్లిదండ్రులను గౌరవిస్తూ, సమాజానికి మంచి సేవ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ సునీత భాయ్, దామ్ సింగ్,రజిత,ఉమా,నాగలక్ష్మి ,రామకృష్ణమూర్తి, ప్రదీప్ ఖాజా, కురుమూర్తి మరియు విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

బీడీ కార్మికుల పిఎఫ్ పై వినతి

నవ తెలంగాణ- ఆత్మకూరు



బీడీ కార్మికుల ప్రావిడెంట్ ఫండ్(పి.ఎఫ్.) లలో ఇదివరకు ఉన్న పీఎఫ్ లు తప్పులను సవరించాలని సంబదిత అధికారులు గురువారం పెబ్బేరుకు వచ్చిన సందర్భంగా వారిని కలిసి వివరించారు. ఈ సందర్భంగా అమరచింత,ఆత్మకూర్, మదనాపురం, మండలాల కార్మికులు తమ సమస్యలను పిఎఫ్‌లో ఉన్న తప్పులను సరి చేయాలని కోరినారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి రాజు, సామేలు మండలాల బీడీ కార్మికులు పాల్గొన్నారు.

వనపర్తి రోడ్డు నందు అన్ని రైలు ఆపాలి

నవతెలంగాణ- ఆత్మకూరు వనపర్తి రూరల్

మదనాపురం నందుగల వనపర్తి రోడ్డు రైల్వే స్టేషన్ గుండా వెళ్లే ప్రతి రైలు ఆపాలని వనపర్తి అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం రైల్వే స్టేషన్ నందు ధర్నా చేశారు. అనంతరం స్టేషన్ మేనేజర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ.. ఇచ్చట నుంచి వెళ్లే బెంగళూరు, చెన్నై, ఎక్స్ప్రెస్ రైలు వెళ్లే ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందన్నారు.కావున ఈ స్టేషన్ నందు కనీసం బెంగళూరు చెన్నై ఎక్స్ప్రెస్ కేరళ రెండు నిమిషాలు రైలు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అఖిలపక్ష వేదిక నాయకులు వెంకటేశ్వర్లు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వా లక్ష్యం

తిమ్మాజీపేట : తెలంగాణ ప్రభుత్వం గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంల ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి విండో ఉపాధ్యక్షులు రాందేవ్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నేరాలపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాసంగిలో రైతులు సాగు చేసిన వరి పంటలు కోతలు కోస్తున్నందున రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికా వద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామాలలోని ప్రతి రైతు లు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విడో డైరెక్టర్ నరేందర్ రెడ్డి సీఈఓ నరేష్ సంఘ సిబ్బంది శ్రీను రాజు గౌడ్ రాజు రైతులు ఉన్నారు.

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
శుక్రవారం 28 ఏప్రిల్ 2023

ప్రజాసమస్యలపై పోరాటం చేయాలి

- ఆత్మీయ సమ్మేళనంలో డాక్టర్ వంశీకృష్ణ



నవ తెలంగాణ -అచ్చంపేట

మున్సిపాలిటీలోని 20వార్డులలో ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. 20వార్డుల కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు మండల పరిధిలోని పాల్కపల్లి శివారులో గురువారం కాంగ్రెస్ కుటుంబ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. రాబోయే రోజుల్లో అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిపే లక్ష్యంగా పట్టణ నాయకులు, కార్యకర్తలందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా పట్టణంలో ఎక్కువ మెజార్టీ తీసుకొచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు గౌరీశంకర్, శ్రీనివాసులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం ప్రారంభం

అచ్చంపేట: మండలం పరిధిలోని మంగళకుంటపల్లిలో కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రియాంకగణేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటివైద్యులు పరీక్షించి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారుఏ. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సైదులు, డాక్టర్స్ గౌతమి, ఏఎన్ఎం వెంకటమ్మ, శ్రీనివాస్, అనిత, ఆశావర్కర్స్ శాంతి, జయమ్మ, రమాదేవి, అంగన్‌వాడీ టీచర్స్ బాలమణి, వార్డుమెంబర్స్ రామ స్వామి, సుల్తానమ్మ, యూత్ అధ్యక్షుడు మన్నెరాజు, బాలస్వామి, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్

నవతెలంగాణ -కందనూలు

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని లక్ష్మణాచారి భవన్లో ఏఐఎస్ఎఫ్ పట్టణ సమితి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలు పెరిగిపోతున్నాయని, ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ముందస్తు అడ్మిషన్లుచేస్తూ, ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యాశాఖ అధికారులు పేపర్ ప్రకటనలకే పరిమితమయ్యారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రానున్న విద్యా సంవత్సరంలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పటిష్ఠంగా అమలు పరిచే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రానున్న విద్యాసంవత్సరంలో విద్యాశాఖ అధికారులు ఆగడాలకు అడ్డుకట్ట వేసి పేద విద్యార్థుల జీవితాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్, పట్టణ కన్వీనర్ స్టీఫెన్ పట్టణ కో-కన్వీనర్ వరుణ్, రాజేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన చేపట్టాలి

- బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ డి. అరవింద్

కందనూలు: అన్ని రాజకీయ పార్టీలో ఉన్నటువంటి బీసీ నాయకులు, కుల సంఘాల నాయకులు ఏకమై బీసీల కులగణన జరిగే వరకు పోరాటం చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా కన్వీనర్ డి. అరవింద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద బీసీ సంఘం నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రాజ్యాంగంలో బీసీలకు సంబంధించిన రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అమలు జరగడం లేదన్నారు. విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో వెనుకబడే ఉన్నారని అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసి ఇప్పటివరకు లెక్కలు బయట పెట్టలేదని మండి పడ్డా రు. బీసీ కులగణనకు మద్దతుగా ఉండి కమిటీ ఏర్పాటుచేసి అధ్యయనం చేయాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు. సగర సంఘం జిల్లా అధ్యక్షుడు బాబు, భాస్కర్ సుధాకర్, వెంకటేష్, సత్యనా రాయణ, నేష లక్ష్మయ్య, శ్రీనివాసులు, గణేష్, రాములు, నిరంజన్, మల్లేష్, పరశురాములు ఉన్నారు.

ప్రహరీ నిర్మాణానికి నిధుల మంజూరు

కొల్లాపూర్ : మున్సిపల్ పరిధిలోని బండాయిగుట్ట చుట్టూ కాంపౌండ్‌వాల్ పార్క్ నిర్మాణ పనులకు కోటి 40 లక్షల రూపాయల నిధులు మంజూరైయ్యాయని పార్కు ప్రహరీనిర్మాణ పనులను ప్రారంభించి సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని గురువారం చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖరచారి తెలిపారు. పార్క్, కాంపౌం డ్ వాల్ నిర్మాణ పనులను నాణ్యతతో చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎమ్మెల్యే బీరం సహకారంతో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, నూతనంగా సీసీరోడ్లు, సైడ్ కాల్వలు నిర్మిస్తున్నామని పారిశుద్ధ్య పరంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చైర్మన్‌తోపాటు మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

రైతు కుటుంబాలను ఆదుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దేశ్య నాయక్

నవతెలంగాణ -బల్మూరు

అకాల వర్షానికి పంటలు వేసుకుని నష్టపోయిన రైతు కుటుంబాలకు ఎకరాకు రూ. 20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశ్యనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఎం ముఖ్యకార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి శంకర్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పంటలు వరి, మామిడితోటలు దెబ్బతిని రైతులు చాలా నష్టపోయారన్నారు. ప్రభుత్వం అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి ఎకరాకు రూ. 20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరిధాన్యం పండించిన ప్రతిగ్రామంలో వరికొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎం శంకర్‌నాయక్, నాయకులు ఆంజనేయులు, రాజు, సోములశీను, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గింజలు కొనుగోలు చేస్తాం

వంగూరు: రైతులు పండించిన ప్రతి గింజను కొనడమే కాకుండా మద్దతు ధర కల్పించి రైతులకు మేలు చేస్తామని సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ప్రైవేట్ వారిని ఆశ్రయించకుండా సహకార సంఘం ఆధ్వర్యంలో విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కిలావణ్య, రైతు సమన్వయ అధ్యక్షుడు నారాయణరావు, హరినాథ్, వైస్ చైర్మన్ బాలస్వామి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు గణేష్‌రావు, లాలుయాదవ్, రాజారంగారావు, సురేందర్, భాస్కరరావు, ఏవో నరేష్, ఏఈవో సంతోష్, సీఈవో విష్ణుమూర్తి తదితరులు ఉన్నారు.

డిగ్రీ కళాశాలను సందర్శించిన న్యాక్ పీర్ టీం

బల్మూరు: బెంగుళూరుకు చెందిన ముగ్గురు సభ్యుల న్యాక్ పీర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. ఇందులో అంతర్భాగంగా మొదటిరోజు గురువారం విచ్చేసి వివిధ విభాగలను సందర్శించారు. ముగ్గురు సభ్యుల బృందానికి చైర్మన్‌గా పశ్చిమ బెంగాల్‌కు చెందిన వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ అశుతోష్ ఘోష్, సమన్వయ కర్తగా రాజస్థాన్‌కు చెందిన ప్రొఫెసర్ అవంత్ వీర్ సింగ్ మద్నవత్ సభ్యుడిగా మధ్యప్రదేశ్ కు చెందిన ప్రొఫెసర్ మంగల్ మీశ్రా ఉన్నారు. ముందుగా ఉదయం 8.00 గంటలకు అతిథులను విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కళాశాల గత ఐదుసంవత్సరాల అభివృద్ధి, విద్యా కార్యక్రమాల గురించి రాబోయే కాలంలో చేపట్టే కార్యక్రమాల గురించి ప్రిన్సిపాల్‌కు వివరించారు. వివిధ శాఖల అధికారులుపాల్గొన్నారు.



నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలి

- జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ ప్రిన్సిపల్ జడ్జి

నవ తెలంగాణ -కందనూలు

జిల్లా కేంద్రంలోని జైలును గురువారం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సబిత ఆకస్మిక తనిఖీ చేశారు. ఖైదీలకోసం జైలులో కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. వంటగ దిని సందర్శించి ఖైదీల కు అందిస్తున్న ఆహారాన్ని గురించి, వండుతున్న ఆహార పదార్థాలు, కూరగాయలను పరిశీలించి, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చెడిపోయిన కొన్ని కూర గాయలను ఆమె గమనించి, వాటిని వాడకుండా తాజా కూరగాయలనే వాడాల ని ఆమె సిబ్బందిని ఆదేశించారు. అనంతరం అక్కడి ఖైదీలతో మాట్లాడి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ఖైదీలకు ఉన్న హ క్కుల గురించి మాట్లాడారు. ఫ్రీ లీగల్ ఎయిడ్, ఫోక్సో యాక్టు, లీగల్ సర్వీ సెస్ యాక్టుల గురించి తెలుపుతూ ప్లీ బార్గనింగ్' గురించి ఖైదీలకు వివరించారు. ఆమెతో పాటు సబ్ జైలు జైలర్ నాగరాజ్, కోర్టు సిబ్బంది ఉన్నారు.



ఘనంగా భగీరథ మహర్షి జయంతి

నవతెలంగాణ- కందనూలు



భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకొని గురువారం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంతిని ఆదనవు కలెక్టర్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరి, ఉప్పర/ సగర సంఘ నాయకులు హాజరై భగీరథ మహర్షికి ఘనంగా నివాళులర్పించా రు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ మాట్లాడుతూ.. భగీరథ మహర్షి ఎంతో కఠోర తపస్సు చేసి తన పూర్వీకులకు, తన వారిని బతికించుకోవడం కోసం గంగను దివి నుంచి భువికి తీసు కువచ్చాడని కొనియాడారు. అదే గంగా జలం నేడు సకల చరాచర జీవరాసుల కు ప్రాణదాయమైనదని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం మహనీయుల ను ఎల్లకాలం మానవాళి గుర్తించుకొనివిధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మహనీయుల పేర్లను పెడుతుందన్నారు. అందులో భాగంగానే తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పేరుతో ఇంటింటికి తాగు నీరు ఇస్తుందన్నారు. ఇలాం టి మహనీయులు ఇచ్చిన స్ఫూర్తిని ఆకళింపు చేసుకొని దైనందిన జీవితంలో అభి వృద్ధి సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ సంక్షేమ శాఖ అధికారిణి రాజేశ్వరి మాట్లాడుతూ.. సగర కుల సంఘనా యకులు లేవనెత్తిన అం శాలు వారి అభ్యర్థనలు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక మంలో పాల్గొన్న సగర కులసంఘం జిల్లా అధ్యక్షుడు ఆవుల భాస్కర్, బాబుసాగర్ మాట్లాడుతూ.. సగర కులస్తులు ఉప్పర కూలి, తాపీ పనిచేస్తూ సంచార జాతులు గా జీవిస్తున్నారని, సగర కులాల ఆర్థిక సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం సహకా రం అందించాలని కోరారు. అదేవిధంగా మెస్త్రీపని చేసేవాళ్లకు సబ్సిడీ ద్వారా ద్విచక్ర వాహనాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకు డు టౌన్ సంఘం అధ్యక్షుడు కొమ్ముల బాలయ్య, సగర జిల్లా నాయకులు ఆవుల నారాయణ, సగర కొమ్ముల శ్రీనివాస్, సగర జిల్లా భవన నిర్మాణ కార్మికుల సం ఘం అధ్యక్షుడు అల్లం రాముడు, మేస్త్రి సగర టౌన్ అధ్యక్షుడు గట్టు శ్రీనివాసులు, సగర గుంటి తిరుపతయ్య, సగర వేముల బాబుసాగర్, బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిడికిల శ్రీనివాసులు, సగర సహాయ బీసీ సంక్షేమ అధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలి

- అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు పాతుకుల శ్రీశైలం



అచ్చంపే రూరల్: ఢిల్లీలో నూతనంగా నిర్మిస్తున్న పార్లమెంటు భవనానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ పేరును పెట్టాలని అచ్చంపేట డివిజన్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శ్రీశైలం అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో అంబేద్కర్ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడారు.. అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, కుల సంఘాలు, అంబేద్కర్ అభిమా నులు, వివిధ రాజకీయ పార్టీలు, అనుబంధ సంఘాలు, బీజేపీ, సీపీఎం, బ హుజన లెఫ్ట్ ఫ్రంట్, సీపీఐ, వైఎస్ఆర్‌సీపీ, ఎంఐఎం, కులసంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు అందరూ ముక్తకం ఠంతో పార్లమెంటు భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాడానికి, ఢిల్లీలో135 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని డిమాండ్ చేయాలని పిలుపునిచ్చా రు. ఈ కార్యక మంలో అంబేద్కర్ సంఘం ముఖ్య సలహాదారులు బిసమల్ల ఆనంద్, బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ ఎంఎం గౌడ్, ఎరుకల సం ఘం డివిజన్ అధ్యక్షుడు మల్లయ్య, మాల మహానాడు నాయకులు పాతుకుల శ్యాం సుందర్, మోతే పెంటయ్య , మోతేరాజు, పిల్లి వెంకటస్వామి, మందారి పర్వతాలు, కుంకి విజయ్ , మీసాల ప్రభాకర్, కురుమయ్య , బిజ్జా ఆనంద్, సంజు, వెంకటయ్య, బుద్దుల కృష్ణ , బాబు, దాసు, మహేంద్రనాథ్, పుల్లయ్య, అనిల్, పోగు రవి, జి. సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ ఏరియర్స్ చెల్లించాలి : సీఐటీయూ



కందనూలు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం మున్సిపల్ కార్మికులకు పెంచిన ఏరియర్స్ వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం మున్సిపల్ కార్మికులకు ఏరియ ర్స్ పెంచగా ఇప్పటివరకు గత సంవత్సర కాలంగా చెల్లించకుండా కార్మికులతో పనిచేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. టెక్నికల్ నాన్ టెక్నికల్ అనే తేడా లేకుండా అందరికీ సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా జరిగే మేడే కార్యక్రమంలో భాగంగా మే 1న మేడే జెండా కార్యక్రమా నికి కార్మికులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. భీముడు, వెంకటయ్య, బాల రాజు, కురుమయ్య, చంద్రయ్య, వెంకటేష్, బాలస్వామి, లక్ష్మమ్మ, రాములమ్మ, వెంకటమ్మ, నాగలక్ష్మి, అలివేల, మాసమ్మ కవిత పాల్గొన్నారు.

మేడేను ఘనంగా నిర్వహించాలి

కందనూలు: ప్రపంచ కార్మికుల దినోత్సవం మే 1నుంచి 7వరకు గ్రామ గ్రామాన మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి సురేష్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని కార్మికుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. చికాగో నగరంలో పని గంటలు తగ్గించాలని జరిగిన పోరాటంలో కార్మిక హక్కులు సాధించుకోవడం జరిగిందని కానీ నేటి పాలకులు కార్మిక హక్కులు లేకుండా కుట్రలు చేస్తున్నారని, ఆ కుట్రలను కార్మిక వర్గం ఐక్యంగా ప్రతిఘంటిచేలా మేడే ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాలేజీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటిస్థలాలున్నవారికి మూడు లక్షలివ్వాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు

వంగూరు: సొంత స్థలం ఉన్న లబ్ధిదారులకు మూడు లక్షలు చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, కార్యదర్శివర్గ సభ్యులు చింత ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సీపీఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.. సీపీఎం పోరాటాల ఫలితంగా నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఉన్నవారికీ మూడు లక్షల ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వకపోవడం దురదృష్టకరమని అన్నారు. అర్హులైన వారిని గుర్తించి తక్షణమే మూడు లక్షలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో పలు మార్లు ఆందోళనలు చేయగా ఇండ్లు లేని వారిని గుర్తించి ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి అర్హులైన నిరుపేదలకు ఇల్లు నిర్మాణం ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బండపల్లి బాలస్వామి, అశోక్, మండల కమిటీ సభ్యులు శివరాములు, ఝాన్సీ, శంకర్, మల్లయ్య, శ్యామలయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



భరోసా సభను విజయవంతం చేద్దాం

కందనూలు: మే 7న జరిగే తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కారంగి బ్రహ్మయ్యపిలుపు నిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని బీఎస్పీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మే7న జరగనున్న తెలంగాణ భరోసా సభగోడ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న అవినీతి కుటుంబపాలనకు వ్యతిరేకంగా రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్‌ప్రవీణ్ కుమార్ అవిశ్రాంతంగా పోరాడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతూ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించడం అంటే ప్రజల జీవితాలను ఏడ్దేవా చేయడమేనని విమర్శించారు. మే7న జరిగే తెలంగాణ భరోసాసభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, జిల్లా అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, కల్యాణ్, కురుమయ్య, పర్వాతలు, వెంకటేష్, మబ్బు రాములు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్

కొల్లాపూర్: వీవోఏలపై ప్రభుత్వం నిర్లక్ష్యపు ధోరణి వీడి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ అన్నారు. గురువారం ఐకేపీ, వీవోఏలు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె పదకొండు రోజుకు చేరుకుంది. మోకాళ్లపై నిలుచొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐకేపీ, వీవోఏలు 11రోజుల నుంచి మండుటెండలో సమ్మెచేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుందని ప్రభుత్వంపై మండిపడ్డారు. ఐకేపీ, వీవోఏలు 3900వేతనంతో ఎట్లా జీవిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కనీస వేతనాల చట్టంప్రకారం 8 గంటల పనిచేస్తే కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని చట్టంలో ఉన్న పాలకవర్గాలు ఎందుకు అమలు చేయడం లేదన్నారు. ఐకేపీ వివరాలు చేస్తున్న టువంటి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వివిధ దఫాలుగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడంతో నిరవధిక సమ్మె చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. వీవోఏలను సెర్ఫ్‌ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించి, సెర్ఫ్ నుంచి ఐడీ కార్డులు ఇచ్చి, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వీవోఏల ఖాతాలో చెల్లించి, అర్హులైన వీవోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగివచ్చి వీవోఏల సమస్యలను పరిష్కరించే అంతవరకు సమ్మెకొనసాగిస్తా మన్నా రు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి నరసింహ, అమీన్, మం డల అధ్యక్షురాలు లక్ష్మీ, ప్రధాన కార్యదర్శి మాధవి, కో-శాధికారి చంద్రకళ, తాలూ కా ఉపకార్యదర్శి అలివేల, సభ్యులు అర్జునయ్య, రామ్, బద్రి, సుశీల, గౌరమ్మ, చెన్నమ్మ, శివ, పావని, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

బల్మూరు: వీవోఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని కనీస వేతనం చట్టం అమలు చేయాలని కోరుతూ పదకొండు రోజుల నుంచి సమ్మె చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎల్. దేశ్యనాయక్ అన్నారు. గురవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెకార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రభుత్వం వీవోఏల డిమాండ్లపై స్పందించి వెంటనే వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎం. శంకర్ నాయక్, వీవోఏల సంఘం మండల అధ్యక్షుడు పాండు, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, హన్మంతు, కృష్ణయ్య, వెంకటాచారి, శంకర్, భాగ్యమ్మ, పద్మ, సునీత, మైముదాబేగం, లలిత, సుధాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు: గత పదకొండు రోజుల నుంచి వీవోల సమస్యలపై పరిష్కరిం చాలంటూ సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంలో విడ్డూరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వీవోఏలు కలిసి మోకాళ్లపై నిరసన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగొచ్చి వీవోలను గుర్తించి కనీస వేతనం రూ. 26 వేలు తగ్గకుండా, అర్హులైన వారికి సీసీలుగా గుర్తించి ప్రమోషన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, లక్ష్మమ్మ, రవికిరణ్, బాలస్వామి, భాస్కర్, సైదులు, చిన్నమ్మ, రాధ, విజయ, సువర్ణ, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

తెలకపల్లి: ఐకేపీ, వీవోఏల సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం వీవోఏలు మండల కేంద్రంలో మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీవోఎలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 వేల రూపాయలను అందజేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ పవన్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్లు లక్ష్మీ, నరేష్, సీఐటీయూ జిల్లా నాయకులు ఏం విజయ్ గౌడ్ వీవోఏలకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వీవోఏల సంఘం మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సుధ, కో-శాధికారి మల్లేష్, వీవోఏలు గిరిజ, భార్గవి, అరుంధతి, రజిత, పరహత్ బేగం, రామకృష్ణ, నీలమ్మ తదితరులుపాల్గొన్నారు.

బిజినేపల్లి: వీవోఏలు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నా 11 రోజుకు చేరింది. వారి సమస్యలు పరిష్కరించకుండా వీవోఏలను వివిధ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని వీవోఏలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సమ్మెకు సంఘీభావంగా బిజినపల్లి ఎంఎంఎస్ ఓబీ వెంకటమ్మ మద్దతునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో-శాధికారి సుమలత, జిల్లా కో-శాధికారి మల్లేష్, ఉపాధ్యక్షుడు అంజి, బిజినపల్లి గౌరవ అధ్యక్షుడు సుధాకర్, శశిరేఖ, మహమ్మద్‌బేగం, ఆంజనేయులు, చిదానందం, ప్రమీల, శారద, సునీత, శివలీల తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో..



బల్మూరులో..

ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



కందనూలు: ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ డీఈవోను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరంలో విద్యాప్ర మాణాలు పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. 5 నుంచి 9వ తరగతి వి ద్యార్థులకు గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారం, భాగహారం సులభంగా చేయగలిగే విధంగా వర్క్ షీట్లను చేయించి ప్రతి విద్యార్థి వారంలో రెండు రోజులు పరీక్ష రాసే విధంగా చూడాలన్నారు. వర్క్ షీట్‌లో చేసిన మూల్యాంక నం సరిగ్గా ఉందా ఏమైనా తప్పులు ఉన్నాయా తోటి విద్యార్థుల ద్వారా పరిశీలన చేయించి అట్టి వర్క్ షీట్ ను మండల స్థాయిలో పరిశీలించి విద్యార్థుల విద్యా ప్ర మాణాలు తెలుసుకునే విధంగా డాక్యుమెంటేషన్ చేయించాలని సూచించారు. సర్వశిక్ష అభియాన్ కో-ఆర్డినేటర్ వెంకటయ్య, జీసీడీవో సూర్యచైతన్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలి

- టీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు భాస్కర్

నవతెలంగాణ- కందనూలు

గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలరైజ్ చేయాలని జిల్లా కమిటీసభ్యులు భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లాకేంద్రంలోని సాయిగార్డెన్‌లో (టీపీఎస్) ఆధ్వర్యంలో గురువారం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యూలరైజేషన్ చేసి జీవో విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొటేషన్ కాలాన్ని సర్వీస్‌గా పరిగణించాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్‌గా గుర్తించి సర్వీస్ ప్రొటీషన్‌గా పరిగణించి వారిని రెగ్యూలర్ చేయాలని, మృతిచెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియమాకాలు చేపట్టాలన్నారు. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్లు ఇవ్వాలని, 317 జీవోతో నష్టపోయిన పంచాయితీ కార్యదర్శులకు న్యాయం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. అంనతరం డిప్యూటీ కలెక్టర్ మోతిలాల్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని వసంతాపుర్‌లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సేవాసమితి శిబిరంలో గురువారం మహిళలకు చిరుధాన్యాలపై అవగాహన నిర్వహించారు. ఇందులో భాగంగా కేవీకే గృహవిజ్ఞాన శాస్త్రవేత్త డా. జ్యోత్స్న మాట్లాడుతూ.. చిరుధాన్యాలతో కలిగే ఉపయోగాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు చిన్నపిల్లల్లో రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన పోషకాహార పదార్థాలు గురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అధ్యాపకులు అమీర్‌భాషా, రేవతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీ డే

వంగూరు : మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో గురువారం ఈసీసీడే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ అక్కిలావణ్య, ఉప సర్పంచ్ నర్మదా ముఖ్యఅతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు... చిన్న పిల్లలు, గర్భిణులకు కిషోరబాలికలకు పౌష్టికాహారాన్ని అందించి ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యాన్ని పరీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ దేవమ్మ అంగన్వాడీ టీచర్లు లక్ష్మమ్మ, ఉమారాణి, అరుణ, వెంక టమ్మ, నిర్మల, పార్వతమ్మ, ఆయాలు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వంగూరు: మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన బద్దుల రవి కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ మృతి చెందడం చాలా బాధాకరమని అది తెలుసుకున్న మా జీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చింతపల్లి గ్రామానికి చేరుకొని బాధిత కుటుం బానికి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామని, రవి లేకపోవడం కాంగ్రెస్‌కి తీరనిలోటన్నారు. ఆయనతోపాటు ముత్యాలరెడ్డి, సురేష్, కార్యకర్తలు ఉన్నారు.

చెక్కు అందజేత

కందనూలు: బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన రూ. 50 వేల చెక్కును జాయింట్ కలెక్టర్ మోతిలాల్ తిప్పరాజతిరుపతమ్మ కుటుంబానికి గురు వారం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇస్త్రీపెట్టె టేబుల్ దుస్తులు కాలిపోవడంతో బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేశ్వరి, అధికారులు శ్రీధర్, జనార్దన్, జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె నవీన్‌కుమార్, మల్లేష్, చంద్రమౌళి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జనజాతరను ఘనంగా నిర్వహిద్దాం

కొల్లాపూర్: పూలే అంబేద్కర్ జన జాతరను ఘనంగా నిర్వహించుకుం దామని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ అశోక్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం సమావేశంలో వారు మాట్లాడుతూ.. మహనీయులైన పూలే సావిత్రిబాయి వారి ఆలోచన విధానాలతో పనిచేస్తూ వస్తున్నామన్నారు. వివిధ కులసా మాజిక ప్రజాసంఘాల నాయకులను ఒకే వేదికపై అంబేద్కర్ జయంతి సందర్భంగా జాతర పేరుతో ప్రజలను సమీకరించి పూలే అంబేద్కర్ జనజాతరను నిర్వహించుకుందామని అన్నారు. అందులో భాగంగానే జిల్లాలోని జరుగు తున్న వివిధ సంఘటనలపై చేసేందుకు సిద్ధమవుదామని తెలిపారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి : ప్రిన్సిపాల్

తెలకపల్లి: విద్యార్థులు విద్యతోపాటు కళా సంస్కృతిక రంగాలలో రాణించాలని ప్రిన్సిపాల్ బాలు అన్నారు. గురువారం స్వర్ణభారతి కళానిలయం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలలో వేసవి సంగీత నృత్యం 2023 శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారులు వేసవి సెలవులను వృథా చేయకుండా సంగీత శిక్షణ శిబిరంలో చేరి కళా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా శారీరక ధృఢత్వం మానసికో ల్లాసం కల్గుతుందన్నారు. ఈ శిక్షణ 35రోజులపాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేకే. రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ కె.అనిత, భాగ్యలక్ష్మీ, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4
శుక్రవారం 28 ఏప్రిల్ 2023

సీపీఆర్‌పై అవగాహన



ఊట్కూర్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురు వారం సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహి ంచా రు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనా రాయణ రెడ్డి హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా డాక్టర్ హబీబ్ సాయి రాం ప్రజా ప్రతి నిధులు , అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్లు ఏ విధంగా సీపీఆర్ చేయాలో చూయించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణా ధికారి విజయకుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు నరసింహులు, అంగన్వాడీ టీచర్స్ ,ఆఫీస్ సబార్డినేట్ మల్లేష్ పాల్గొన్నారు.

ఆకస్మికంగా ఉపాధి పనుల తనిఖీ : అడిషనల్ కలెక్టర్



మరికల్ : ఉపాధి హామీ పనులు, గోదాం నుంచి పెద్దచెరువు వరకు అండర్ డ్రైనేజీ పనులు , ఇంకుడు గుంతల నిర్మాణ పనులను అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిథల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ ఉపాధి కూలీలకు ఓఆర్ ఎస్ ప్యాకెట్లు అంద జేశారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పనులు చేపడుతున్న కూలీలకు గిట్టుబాటు కూ లి పడేవి ధంగా కూలీల సంఖ్య పెంచాలని ఎంపీవో బాలాజీని ఆదేశించారు. ఈ కార్యక్ర మానికి ఇన్‌చార్జి ఎంపీడీవో సద్గుణ, ఎంపీఓ బాలాజీ, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు, సర్పంచ్ కే. గోవర్ధన్, కో ఆర్డినేట్ సభ్యుడు ఎండీ. మతిన్, ఎంపీటీసీ సీమ గోపాల్ , ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మే డే పోస్టర్ల ఆవిష్కరణ



ఊట్కూర్‌లో..



మరికల్‌లో..

ఊట్కూర్ : మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో గురువారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మే డే పోస్టర్లను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీయూ జిల్లా సహాయ కార్యదర్శి కనక రాయుడు , కార్మిక సంఘం నాయకులు కోళ్ల కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కృష్ణ సాగర్, అంజప్ప , రాజు , తిప్పయ్య , బాలాంజప్ప , నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మరికల్ :ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో 138వ మే డే పోస్టర్లను గురువారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఐఎఫ్‌టీయూ జిల్లా కోశా ధికారి పీ. రామాంజనేయులు మాట్లాడుతూ మే 1న మే డే ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని మండల కార్మిక వర్గాన్ని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల రైతులు, కర్షకులు, కూలీలు పోరాడాలని పిలుపునిచ్చారు. గత మేడే సందర్భంగా కేసీఆర్ భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇస్తామన్న హామీని తక్షణమే అమలు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ డబ్బులు మేడే సందర్భంగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి మేడే సంద ర్భంగా వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం కార్మికులకు చెల్లిస్తానన్న గౌరవ వేతనం తక్షణమే మే డే సందర్భంగా అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగుకార్మిక, వ్యతిరేక లేబర్ కోడ్స్ నిలుపుదలకై పోరాడుదామన్నారు.మండలంలోని వివిధ రంగాల కార్మికులు మే మేడే కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఎస్ బాలయ్య ,గ్రామపంచాయతీ వర్కర్స్ రఘు, మూర్తి, సీమరాజు, మోహన్ ,బాబు ,రాజన్న, కురుమక్క, సరోజ పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరు

- ఎంపీపీ విజయకుమార్



గట్టు : చిన్నోనిపల్లి ఆర్అండ్ఆర్ సెంటర్ నుంచి అయిజ మండలం భూంపురం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు ఎంపీపీవిజయకుమార్ తెలిపారు. గురువారం మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ చిన్నోనిపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపుకు గురైన కొత్త చిన్నోనిపల్లి గ్రామం ఆర్.ఆర్ సెంటర్ నుంచి అయిజ మండలం భూంపురం వరకు 2.7 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు రూ.2.45 కోట్లు మంజూరైనట్లు ఎంపీపీ తెలిపారు. ఈ రోడ్డుతో గట్టు, అయిజమండలాలకు వారధిగా ఉంటూ ఈ రోడ్డు మిట్టదొడ్డి, భీంపురం, అంతంపల్లి, లింగాపురం, చాగదోన, అటు ఆంధ్ర ప్రదేశ్ వెళ్లే నాగలదిన్నె బ్రిడ్జి వరకు కనెక్టివిటీగా ఉంటుందంటూ ఎంపీపీ పేర్కొన్నారు. ఈ రోడ్డు ఏర్పాటుకు కృషి చేసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి, కలెక్టర్ వల్లూరు క్రాంతికి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హనుమంతు నాయుడు, చిన్నోనిపల్లి సర్పంచ్ ఉమాదేవి దేవేందర్, మిట్టదొడ్డి సర్పంచ్ షడ్రిక్, రాయపురం ఎంపీటీసీ రంగస్వామి , మాజీ ఎంపీటీసీ బుడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

రాలంపాడులో కబడ్డీ పోటీలు ప్రారంభం



ధరూర్ : మండలంలోని ర్యాలంపాడులో సవరమ్మ అవ్వ జాతర సందర్భంగా బీకేఎస్ఆర్ జిల్లాస్థాయి ఓపెన్ కబడ్డీ టోర్నమెంట్ నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాని ఇస్తాయని అన్నారు.అంతకుముందు ఎంపీపీ కూత కోసి కబడ్డీ టోర్నీని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కరెమ్మ, మండల యూత్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ అంపన్న, నర్సింహులు గౌడ్, నాగన్న లక్ష్మన్న, రంగా రెడ్డి, బాలు, రంగన్న గౌడ్,రాముడు, లక్ష్మన్న పాల్గొన్నారు.

డీలర్ల సమస్యలు పరిష్కరించాలి



మరికల్: తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రేషన్ డీలర్లు ఆత్మీయ సమ్మేళన రాష్ట్ర రేషన్ డీలర్ల అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మహ బూబ్‌నగర్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి గురు వారం బయలు దేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముకుంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి జనార్ధన్ ,రాజేశ్వర్ రెడ్డి, రవి కుమార్, తిరుపతి రెడ్డి, శేఖర్ రెడ్డి , రాయుడు, రామచంద్రయ్య , జనార్ధన్, రామ్ రెడ్డి, సతీ రెడ్డి, స్వామి, మేశ్వర్ రెడ్డి, వెంకట్ రాములు, నర్సింలు, జయమ్మ, లక్ష్మి, నాగరాజ్ , నారాయణ, నారాయణపేట జిల్లా, ఉమ్మడి జిల్లా రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌కు తరలిన నాయకులు

ధరూర్: తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టీయూ, వివిధ కార్మిక సంఘాలతో జీపీజేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యాక్రమాన్ని జయప్రదం చేయా లని కోరారు. గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సద స్సుకు జోగులాంబ గద్వాల్ జిల్లా నుంచి బయలుదేరారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ , రాఘవేంద్ర, భీమన్న , నర్సిములు, బజరమ్మ , భీమేష్ , చాంద్, నాగప్ప , సవరణ మల్లేష్, కిష్టన్న, ఆంజనేయులు , చిన్నభీమేష్ , చంద్రాములు , కాళప్ప తదితరులు పాల్గొన్నారు.



భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



ధరూర్‌లో..



గట్టులో..

ధరూర్ : భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకుని అనుకున్న పనులు సాధించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. గురువారం మహర్షి భగీరథ జయంతిని పురస్కరించుకొని గద్వాల సగర సంఘం, జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ అధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన భగీరథుడు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టుదలకు మారు పేరు భగీరథ మహర్షి అని, ఎవరైనా కఠోర శ్రమతో విజయం సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశారని భగీరదుడితో పోల్చుకుంటారని అన్నారు. సగర చక్రవర్తి వంశానికి చెందిన భగీరథుడు కఠోర శ్రమతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహానుభావుడని అన్నారు. తమ పూర్వీకులైన సగరులకు వుత్తమ గతులు కల్పించేందుకై వైశాఖ శుద్ధ సప్తమి నాడు దివిజ గంగను భువికి తీసుకువచ్చిన భగీరథ మహర్షి జన్మ దిన వేడుకలను ప్రభుత్వ పరంగా నిర్వహించు కోవడం హర్షణీయమన్నారు. భగీరథ జయంతిని తెలంగాణలోని అన్ని ప్రాం తాల్లో నిర్వహిస్తున్నట్లు, ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలి పారు. ధరూర్ మండలకేంద్రంలోని పాతగేరు వద్ద సాగర కుల సంఘం అధ్వర్యంలో సాగర్ భగీరథ మహర్షి చిత్రపటానికి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్వేత ప్రియదర్శిని, డీపీఆర్ఓ చెన్నమ్మ, ఎ ఓ యాదగిరి, రాజు, మదన్ మోహన్, గట్టు సర్పంచ్ ధనలక్ష్మి, జిల్లా అధ్యక్షుడు మిరప కాయల వెంకటేష్ , జనరల్ సెక్రెటరీ వల్లూరి శేఖర్, రవి సాగర్,బండి తిమ్మప్ప, సవారన్నసురేష్, వెంకటేష్, రవి,విరేష్,వెంకటేష్, పరుశ, తిరుమలేష్, నర్సప్ప, హన్మేష్, కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గట్టు : భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకుని అనుకున్న పనులు సాధించాలని ఆర్డీఓ రాములు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో మహర్షి భగీరథ జయంతిని పురస్కరించుకొని భగీరథుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భగీరథుడు పట్టుదలకు మారు పేరని, పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఎవరైనా కఠోర శ్రమతో విజయం సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశామని భగీరథుడితో పోల్చుకుంటారని అన్నారు. సగర చక్రవర్తి వంశానికి చెందిన భగీరథుడు కఠోర శ్రమతో దివి నుంచి భువికి గంగను రప్పించిన మహానుభావుడని అన్నారు. తమ పూర్వీకులైన సగరులకు ఉత్తమ గతులు కల్పించేందుకై వైశాఖ శుద్ధ సప్తమి నాడు గంగను భువికి తీసుకువచ్చిన భగీరథ మహర్షి జన్మదిన వేడుకలను ప్రభుత్వపరంగా నిర్వహించుకోవడం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలోని తాహసీల్దార్ మహమ్మద్ , ఎంపీపీ విజయకుమార్ , సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు హనుమంత నాయుడు, సర్పంచులు ఉమాదేవి, దేవేందర్, సెంట్రిక్ , ఎంపీటీసీ రంగస్వామి తాహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాలతో ప్రజల్ని మభ్యపెట్టడం తగదు

- నియోజకవర్గ ప్రజలకు ఏం చేశారని సమ్మేళనాలు?
- డబుల్ బెడ్రూం,మూడెకరాల భూ పంపణీ ఎంత మందికిచ్చారు..?
- బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్



ధన్వాడ :ఆత్మీయ సమ్మేళనాల పేరుతో నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టడం తగదని బీఎస్పీ నారాయణపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బొదిగెలి శ్రీనివాస్ అన్నారు. గురువారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు ఏం ఒరగబెట్టారో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలన్నారు. ఓట్ల కోసం ఆత్మీయ సమ్మేళనాలు పెట్టడం కాదని.. ఎంత మంది పేదలకు మూడెకరాల భూ పంపిణీ, డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.సమస్యలను గాలికొదిలేసి మద్యం, విందూ, వినోదాలతో సమావేశాలు పెట్టి అసలైన సమస్యల్ని పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఎన్నో గ్రామాలకు కనీసం రోడ్లు కూడా వేయని దుర్మార్గమైన పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డిని గద్దెదించాలన్నారు. పేదల జీవితాలు మారాలంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పేట నుంచి బహుజన బిడ్డను అసెంబ్లీ కి పంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి వెంకటేష్ ముదిరాజ్, అసెంబ్లీ అధ్యక్షుడు హన్మంతు, బీఎస్పీ మండల అధ్యక్షుడు రవి యాదవ్, కోశాధికారి జడల బాల్ రాజ్, బీఎస్పీ నాయకులు రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలి : ఎంపీపీ



గట్టు : మండలంలో రేషన్ షాపులను ఏర్పాటు చేయాలని గట్టు ఎంపీపీ విజయ్ కుమార్ కోరారు. గురువారం స్థానిక తాహసీల్దార్ కార్యాలయాన్ని గద్వాల ఆర్డీఓ రామునాయక్ సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆర్డీఓ అక్కడున్న సిబ్బందితో మాట్లాడి రికార్డులను పరిశీలించారు. అనంతరం గట్టు ఎంపీపీ విజయకుమార్ ఆర్డీఓతో మాట్లాడుతూ చమనాఖాన్దొడ్డి బసవపురం గంగిమన్దొడ్డి ముచ్చోనిపల్లి తారాపురం కొత్తపల్లి ఆరు నెలల నుంచి ఖాళీగా ఉన్న రేషన్‌షాపులను ఏర్పాటు చేయాలని ఆర్డీవోకు విన్నవించారు. అనంతరం ఆయన పది రోజులలో పూర్తి చేస్తానని ఎంపీపీకి ఆర్డీవో తెలిపారు. ఆర్డీవోతో పాటు తాహసీల్దార్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలపట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై



ధరూర్ : వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రుల అప్రమత్తంగా ఉండాలని గద్వాల పట్టణ ఎస్సై రామస్వామి సూచించారు. గురువారం గద్వాల పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ ఎండ వేడిమి నుంచి సేదతీరడానికి సరదా కోసం తోటి స్నేహితులతో కలిసి సమీపంలోని చెరువులు, కుంటలు,బావులు వద్దకు ఈతకు వెళ్లకుండా చూసుకోవాలని అన్నారు. రెండు రోజుల క్రితం పట్టణ కేంద్రంలోని లింగం బావిలో తెలుగు పేటకు చెందిన బాలుడు బావిలో మునిగి మృతి చెందిన విషయం అందరికీ విదితమేనన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకో వాలన్నారు. మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు చేతికిచ్చి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని,మైనర్ పిల్లలు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడితే యజమానిపై కేసులు నమోదు చేసి చటపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లలకు మేథశక్తికి ఉపయోగపడేలా సాంకే తిక పరిజ్ఞానంతో పిల్లల కాలక్షేపం అయ్యేలా చూడాలని ఎస్ఐ పేర్కొన్నారు.

గ్రాట్యువిటీ చెల్లించాలని సీడీపీఓకు వినతి



ధరూర్ : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం.. అంగన్‌వాడీ టీచర్లు , హెల్పర్లకు గ్రాట్యువిటీ చెల్లించాలని గురువారం సీడీపీఓ హేమలతకి వినతి అందజేశారు.ఐదు సంవత్సరాలు పూర్తయిన అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్లు, మినీ వర్కర్లకు గ్రాట్యువిటీ చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కోర్టు తీర్పు ఇచ్చి సంవత్సరం గడుస్తున్నా తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 1972 చట్ట ప్రకారం చెల్లిం చాలని, గౌరవ వేతనం పేరుతో అంగన్వాడీ ఉద్యో గులు పొందుతున్న పారితోషకాన్ని వేతనంగా పరిగణి ంచాలని డిమాండ్ చేశారు. తక్షణమే వారిని ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. పదవీ విరమణ పొందిన వారికి రిటర్మెంట్ బెనిఫిట్స్‌తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంద జేశారు. కార్యక్ర మంలో మోహనమ్మ , నరసమ్మ శారద, వనజ, శ్రీదేవి, విజయలక్ష్మి, సౌభాగ్య, ఆశమ్మ , వనిత, లక్ష్మీదేవి , పుష్పవతి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ నరసింహ పాల్గొన్నారు.

17మంది అరెస్ట్ : ఎస్పీ



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో నకిలీ బీమా పత్రాలు, అర్సీలు, బీమా కంపెనీల లోగోలతో కల్గిన నకిలీ ధ్రువపత్రాలు తయారుచేసే 17 మంది అరెస్ట్ చేసినట్లు ఎస్పీ సృజన తెలిపారు. ఒక కారు, రెండు కలర్ ప్రింటర్స్, రెండు ల్యాప్ టాప్స్, డ్యాకు మెంట్స్ స్టాంపులు,16 సెల్‌ఫోన్లను నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు.

పనులను పరిశీలించిన ఎంపీడీవో



ఊట్కూర్ : ఎన్ ఆర్ ఈ జీ ఎస్ పనుల్లో భాగంగా మండలంలోని చిన్నపొర్లలో జరుగుతున్న పారంపాండ్ పనులను ఎంపీడీవో కాళ్లప్ప గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

వేసవికాలం ఉండడంతో ఉపాధి కూలీలకు సర్పంచ్ మాలిపటేల్ రవీందర్‌రెడ్డి సొంత ఖర్చులతో ఓఆర్ఎస్ ప్యాకెట్లను కూలీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఓఆర్ఎస్ కలిపిన నీళ్లు తాగాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఈసీ శ్రీనివాస్,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు వర్క్ షీట్ల అందజేత



ఊట్కూర్ : మండలంలోని నిడుగుర్తి గ్రామంలోని ప్రాథమి కోన్నత పాఠశాల విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేవిధంగా తరగతుల వారీగా వర్క్ షీట్లు తయారు చేసి గురువారం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి తరగతుల వారీగా తెలుగు, ఆంగ్లం, గణితంకు సంబంధించిన కృత్య పత్రాలు ప్రత్యేకంగా రూపొందించి ప్రతి విద్యార్థికి అందజేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు ప్రోత్సాహంగా, సులభంగా అర్థం చేసుకొని నేర్చుకునే విధంగా రూపొందించినట్లు తెలిపారు. దీంతో సెలవులలో కూడా విద్యకు ఆటంకం ఏర్పడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, ఉపాధ్యాయులు వెంకటప్ప, ఆంజనేయులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించని అధికారులపై ఆగ్రహం

ధన్వాడ : అధికార పార్టీకి ప్రభుత్వ అధికారులు తొత్తులుగా మారి ప్రోటోకాల్ పాటించకుండా వడ్ల కొనుగోలు ప్రారంభోత్సవం చేయడంపై ధన్వాడ జెడ్పీటీసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ధన్వాడ మండలం కిష్టాపూర్, రామకృష్ణాయపల్లి, మందిపల్లి ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోళ్లను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఏర్పాటు చేసిన బ్యానర్ పై జెడ్పీటీసీ, ఎంపీపీ ఫొటోలు లేకపోవడం పట్ల అక్కడనే అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ పాటించకుండా తమఫోటోలను ఎందుకు పెట్టలేదంటూ జెడ్పీటీసీ నిలదీశారు. అక్కడ ఏర్పాటు చేసిన బ్యానర్‌ను తొలగింపజేశారు. అధికారుల తీరును మార్చుకోవాలని హెచ్చరించారు.

